శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు



నెల్లూరు అర్బన్, డిసెంబరు 24, ప్రభాతవార్త: క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. యేసుక్రీస్తు బోధనలు నేటి ప్రపంచానికి ఎంతో ఆచరణీయమైనవి, యేసు క్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. క్రీస్తులోని దయాగుణం, సహనం, దాతృత్వం, త్యాగం వంటి లక్షణాలు ఎవరినైనా ఆకర్షిస్తాయని, ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను కలిగి ఉన్నప్పుడే అదే నిజమైన క్రిస్మస్ అవుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు కార్పోరేషన్ డిసెంబర్ 24 ప్రభా తవార్త** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభా కర్‌రెడ్డి క్రైస్తవ సోదరీ, సోదరులకు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచానికి శాంతి,ప్రేమని ఉపదేశించి ఆరాధించ బడుతున్న ఏసుక్రీస్తు పుట్టినరోజు అందరికి పండు గరోజు చిన్నారుల నుండి పెద్దల వరకు అందర్ని సంతోషాలతో ముంచెత్తే పండుగ క్రిస్మస్. ఏసుక్రీస్టు కరుణతో ప్రతిఒక్కరు ఆనందం తో గడపాలని ఆయన మనస్ఫూర్తిగా కోరు తున్నట్లు తెలిపారు.

## క్రైస్తవులకు, నగర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని క్రైస్తవులకు, నెల్లూరు నగర ప్రజలకు క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ క్రిస్మస్ శుభాకాంక్షలు శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రేమ, శాంతిని విశ్వమానవాళికి తెలియజేసిన యేసుక్రీ స్తు జన్మదినాన్ని క్రిస్మస్ పండుగగా జరుపుకుం టున్నామని, యేసు క్రీస్తు జన్మించిన శుభదినం ప్రజలందరి జీవితాలలో శాంతి నింపాలని, ప్రపంచమంతా మంచి జరగాలని, ప్రతి ఒక్కరూ క్రిస్మస్ పండుగను భక్తి శ్రద్ధలతో, కుటుంబ సభ్యుల నడుమ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మేయర్ ఆకాంక్షించారు.

# మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంది



**వెంకటాచలం డిసెంబర్ 24 ప్రభాతవార్త** మత్స్యకార కుటుంబాల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమా కార్యక్రములు అమలు చేస్తూ మత్స్యకారులకు అండగా వుంటుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ద న్‌రెడ్డి తెలిపారు. మీనోత్సవ కార్యక్రములో భాగంగా ప్రదాన మంత్రి మత్స్య సంపద యోజన పటదకం క్రింద సర్వే పల్లి రిజర్వాయర్‌లో 3 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం మంత్రి కాకాణి మాట్లడుతూ ఈపధకం క్రింద కేంద్ర ప్రభుత్వ 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వ 40 శాతం, నిదులు ఖర్చు చేయటం జరుగుతుందన్నా రు. మత్స్యకారులకు అండగా నిలవడానికి అనేక పధకాలను శ్రీకారం చుట్టారన్నారు. రిజర్వాయర్ పరిదిలో 16 గ్రామాల్లోని 522 మందికి మత్స్యకార కుటుంబాలకు జీవనోపాది కలుగుతుందన్నారు. చేపట వేట నిషేద సమయంలో మత్స్యకారులు జీవనోపాదికి గతంలో నాలుగు వేలు ఇస్తుండగా జగన్‌మోహన్‌రెడ్డి అదికారంలోకి రాగనే 10 వేలు చేసి మత్స్యకారులకు అందజేయటం జరుగుతుందన్నారు. 2500 ఉన్న పింఛన్‌ను 2750కు పెంచి నేరుగా ఇంటికి అందజేయటం జరుగుతుందన్నా రు. అనంతరం పారిచర్లపాళెంలో మంత్రి కాకాణి గడప, గడప కార్యక్రము నిర్వహించి ప్రజలు సమస్యలు తెలుచుకోని సమస్యలు లేకుండా పరిష్కరించాలని అదికారులను అదేశించారు. ఈకార్యక్రములోఆప్కాఫ్ చెర్మన్ కొండూరు అనిల్‌బాబు, మత్స్యకార జాయింట్ డైరక్టర్ నాగేశ్వ రావు, తహశీల్దార్ నాగరాజు, ఎంపీడివో సుస్మిత, ఉప ఎంపిపి కనుపూరు కోందరామిరెడ్డి, జిల్లా వైసిపి అదికార ప్రతినిది మందల వెంకటశేషయ్య, ప్రభాకర్‌రెడ్డి పాల్గోన్నారు.

## మిరపను ముంచిన మాండూస్

**చేజర్ల, డిసెంబర్24ప్రభాతవార్త:** మాండూస్ తుఫాన్ కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో మిరప పంట తీవ్రంగా దెబ్బతినింది. మెట్టప్రాంతాల రైతులు కూరగాయల సాగుతో జీవనోపాధి కలిగించవచ్చని పంటను సాగుచేశారు. అయితే మాండూస్ తుఫాన్ వలన తీవ్రమైన వర్షాలు కురిసి పంట దెబ్బతినింది. దీంతో వేసిన పంట కాపు కాయక పెట్టిన పెట్టుబడి చేతికందక రైతులు తీవ్రంగా నష్టపోయారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి మిరప రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

# అంతర జిల్లా మోటర్ సైకిల్ దొంగల అరెస్ట్



**వెంకటాచలం డిసెంబర్ 24 ప్రభాతవార్త** పట్ట పగలు రాత్రి తేడా లేకుండా రైతలు పంట పోలాల్లో ఉన్న మోటర్ బైక్‌లపై రెక్కీ నిర్వహించి, చేడు వ్యసనాలకు .జల్సాలకు బానిసలై మోటర్‌బైక్‌లను చోరి చేసి వచ్చిన నగదుతో జల్సాలు చేసుకుంటున్న అంతర్ జిల్లా మోటర్‌బైక్‌లు దొంగలను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరనట్లు నెల్లూరు రూరల్ డిఎస్పీ వీరాంజనేయరెడ్డి తెలిపారు. శనివారం వెంకటాచలం పోలీసు స్టేషన్‌లో అంతర్ మోటర్‌బైక్‌లు చోరిలకు పాల్పడిన ముద్దాయిల వివరాలు వెల్లడించారు. నార్త్ ఆమలూరు, జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాకకు చెందిన శ్రీరాం రవి దుర్గా. దేవర కోండ జీవదాసు ,ఇద్దరు వ్యక్తులుబైక్‌లకు తాళాలు పగల కోట్టి, మారు తాళాలతో మోటర్ బైక్‌లను చోరీలకు పాల్పడే వారు. జిల్లా ఎస్పీ విజయరావు అదేశాలు మేరకు నెల్లూరు రూరల్ డిఎస్పీ, వీరాంజనేయరెడ్డి పర్యవేక్షణలో ప్రత్యేక టీమ్‌గా ఏర్పాటు చేసి మోటర్‌బైక్‌లు దొంగలను అరెస్ట్ చేశారు. వెంకటాచలం పోలీసు స్టేషన్ పరిదిలో 4, కోవూరు పరిదిలో 3, బాలజీనగర్ పరిదిలో 2, నెల్లూరు రూరల్ పరిదిలో 1, తోటపల్లి గూడూరు పరిదిలో 1, మనుబోలు పరిదిలో 1, కలువాయి, 1, గూడ్లూరు, 1, నాయడుపేట 1, కోట 1, మెత్తం 16 బైక్‌లు 10 లక్షలు విలువ చేసేబైక్‌లను స్వాదీనం చేసుకున్నట్లు డిఎస్పీ వెల్లడించారు. బైక్‌ల చోరికి పాల్పడిన ముద్దాయిలను పట్టుకున్న సిఐ గంగాదర్ ఎస్ఐ అయప్ప, ఐడి పార్టీ శిబ్బందిని రివార్డులు ప్రకటించి అబీనందించారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవం



**నెల్లూరు అర్బన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** ప్రజలందరూ వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఎక్కడా రాజీ పడకుండా నాణ్యమైన వస్తు సేవలు పొందాలని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం డీఆర్‌డీఏ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన జాతీయ వినియోగ దారుల దినోత్సవానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వస్తువుల నాణ్యతా ప్రమాణాలు సూచించిన విధంగా లేకపోయినా, విక్రయదారుడు సమస్యను పరిష్కరించకపోయినా జిల్లా వినియోగదారుల ఫోరంలో ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. వినియోగదారుడు ఎక్కడా నష్టపోకుండా ఫోరం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లా వినియోగదారుల కమిషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ మాట్లాడుతూ వినియోగదారుల ఫోరం ఏర్పడి జిల్లాలో మూడు దశాబ్దాలు దాటిందని, కేసుల సంఖ్య కూడా బాగా పెరిగిందన్నారు. జిల్లాలో 230 కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ప్రతి ఒక్క వినియోగ దారుడు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని, వస్తు సేవల పరంగా, సేవారంగంలో ఏ చిన్న సమస్య వచ్చినా వినియోగదారుల ఫోరాన్ని ఆశ్రయించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసిన వస్తువులకు సంబంధించి ఏచిన్న నష్టం వాటిల్లినా, నాణ్యతా ప్రమా దాలు లేకపోయినా ఫోరంలో కేసులు వేయాలన్నారు. కేసుల తీవ్రతను బట్టి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల ఫోరంలో సేవలు అందిస్తాయన్నారు. తమ పరిధిలోని అన్ని కేసులను సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు వినియోగదారుల చట్టం ఆవశ్యకత గురించి క్లుప్తంగా వివరించారు. అనంతరం వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు మొమెంటో, నగదు పురస్కారాలను జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. తొలుత వినియోగదారులందరికీ అవగాహన కలిగేలా రూపొందించిన మేలుకొలుపు అనే పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, డీఆర్‌డీఏ పిడి సాంబశివారెడ్డి, ఉప విద్యాశాఖాధికారి హరిప్రసాద్ పా ల్గొన్నారు.

## అధికారులనే బెదిరిస్తూ వారిని గురించి మాట్లాడడం హాస్యాస్పదం



నెల్లూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యంజగన్ సీఎంగా ఫెయిల్ అయ్యారని, ఆయన ప్రభుత్వం దివాలా తీసిందన్న చందాన రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి చెప్పకనే చెపుతున్నాడని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్ ఆరోపించారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి భోదించ, సమీకరించు, పోరాడు అన్న అంబేద్కర్ సిద్ధాంతాన్ని చెప్పారని అయితే ఆ సిద్ధాంతాన్ని బెదిరించు, సమీకరించు, భుజించు అన్న విధంగా ఆయన అమలు చేస్తు న్నాడన్నారు. నేనొక్కడినే వెదవని కాదని అందరూ వెదవలేనని అన్న రీతిలో మంత్రిని పక్కన పెట్టుకుని ఆయన పనికిమాలిన మంత్రని శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో చెప్పకనే చెప్పారన్నారు. శ్రీధర్‌రెడ్డి సొంతంగా ఏపని చెయ్యరని ఆయన తీరు కోకిలను గుర్తుచేస్తుందన్నారు. టీడీపీ హయాంలో దర్గా అభివృద్ధికి రూ.20కోట్లు మంజూరు చేసి, సగం పని పూర్తి చేశామన్నారు. మైనార్టీ గురుకుల పాఠశాల కోసం రూ.15కోట్లు మంజూరు చేసి 90శాతం పనులు పూర్తి చేస్తే గడచిన మూడున్నరేళ్ళలో ఐదు శాతం పనులు పూర్తి చేయాలారాని శ్రీధర్‌రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించాడు. మీ అసమర్థత వల్ల గురుకుల పాఠశాల పూర్తి చేయలేక మీ అన్నదమ్ములకు కమిషన్లు ఇవ్వలేక కాంట్రక్టర్ పారిపోయడాని అబ్దుల్ ఆరోపించాడు. ముంపు ప్రాంతాల్లో జగనన్న కాలనీల పేరిట ఇళ్ళస్థలాలను జననివాసం ఉండలేని వావిలేటిపాడులో ఇచ్చాడన్నారు. గొల్లకందుకూరులో అక్రమ ఇసుకరవాణా చేస్తున్నప్పుడు ప్రశ్నించని ఎమ్మెల్యే ఇప్పుడెందుకు ప్రశ్నిస్తున్నారని ఎందుకంటే వారి వద్ద నుంచి రావాల్సిన వాటాలు ఇంకా అందలేదని వివరించారు. ఏడాది క్రితం అక్రమ ఇసుక రవాణా గురించి కలెక్టర్, జాయింట్ కలెక్టర్లకు 5హెక్టార్లలో తవ్వాల్సిన ఇసుకను 100 హెక్టార్లులో తవ్వారని తాము చెప్పినా వారు పట్టించుకోలేదని గుర్తు చేశారు. దుర్మార్గాలకు పాల్పడుతున్న శ్రీధర్‌రెడ్డికి అంబేద్కర్ పేరును తలచే అర్హత లేదన్నారు. తాము సౌత్‌మోపూరులో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించినప్పుడు హడావుడిగా వైసీపీ నేతలు జెసిబి పెట్టి కట్టను తవ్వేశారని ఆనాడే 150 ఎకరాలు ముంపు గురి అవుతాయని మేము హెచ్చరించామాన్నారు. నష్టపోయిన 150 ఎకరాలకు వచ్చే పంట విలువ 600పుట్లకు పుట్టికి 16,900లెక్కన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారున. వైసీపీ పడవ మునిగిపోతుందని కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని వైసీపీలో ఎందుకని పక్క పార్టీల వైపు స్వాతిముత్యం వేషాలు వేసే శ్రీధర్‌రెడ్డి చూస్తూ ఇప్పటికే ప్రయత్నాలు మొదలు పెట్టారన్నారు. కమిషనర్ కోటి రూపాయలతో భవనం నిర్మించుకుంటున్నాడని ఆరోపించిన కోటంరెడ్డి ప్రజాప్రతినిధిగా రూ.25కోట్లతో సొంత భవనాన్ని నిర్మించుకుంటున్నాడని ఆయన అంత ధనం ఏలా వచ్చిందని శ్రీధర్‌రెడ్డి ప్రజలకు చెప్పాలన్నారు. రావత్ మంచి అధికారి అని శ్రీధర్‌రెడ్డి, ఆయన తమ్ముడి గురించే తెలిసే ఆయనకి కూర్చోమని చెప్పి ఉండరన్నారు. ధనుంజయరెడ్డి పేరు చెప్పి బావా బావమరుదులు వసూళ్లకు పాల్పడు తున్నారని ఆరోపించారుఏ. వైసీపీ నాయకులు చేస్తున్న అక్రమాలపై జగన్‌కి లేఖ రాయనున్నానని ధనుంజయరెడ్డి, ఆయన బామ్మర్దులు ఎన్ని అక్రమాలకు పాల్పడుతున్నారో తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీధర్‌రెడ్డిని ప్రజలు తక్షణమే బహిష్కరించకపోతే మన ఆస్థి, మాన, ప్రాణాలనే కోల్పోవాల్సి వస్తుందని అబ్దుల్‌అజీజ్ రూరల్ నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి జన్ని.ంమణయ్య, సాభిర్‌ఖాన్, ఊరందూరు.సురేంద్రబాబు, దొడ్డపనేని.రాజానాయుడు, జలదంకి.సుధాకర్, మాతంగి.కృష్ణ, ఉప్పు.భాస్కర్, అస్లాం, బషీర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# కార్డుల కోత......ఫించన్లు వడపోత





**కందుకూరు, డిశంబర్24, ప్రభాతవార్త** రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలను కుదింపు చేస్తోంది. ఇందులో భాగంగా రేషన్ కార్డు దారులకు భారీగా కోత విధించింది. భోగస్ కార్డు ఏరివేసే కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలకు పూనుకుంది. మరోవైపు కేంద్రప్రభుత్వం వచ్చే ఏడాది డిశంబర్ 23వరకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించిన కొద్ది గంటల్లోనే రాష్ట్రంలో రేషన్‌కార్డులు కోతకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఒక వైపు ధరఖాస్తు చేసుకున్న 15రోజుల్లో కార్డులు ఇస్తామని చెబుతూనే ఉన్న కార్డులను తొలగించే కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. దీంతోపాటు ఫించన్లుకూడా వడపోత కార్యక్రమానికి శ్రీకారంచుట్టారు .పెద్దఎత్తున తొలగించేందుకు అధికా రులు కసరత్తు చేశారు. ఇందుకోసం సంతకాలులేకుండా ఫించన్ దారులకు నోటీసులు పంపారు. మీ ఫించన్ తొలగిస్తామని ఎందుకు ఉండాలో చెప్పాలంటూ నోటీసులో పేర్కొన్నారు. కానీ ధృవీకరణ కలిగిన అధికారి సంతకం లేకుండానే సంబంధిత వ్యక్తులకు నోటీసులు పంపించి రెండు రోజుల్లో జవాబు ఇవ్వాలంటూ ఒత్తిడి పెంచుతున్నారు నిన్నా, మొన్న టి దాకా ఫించన్లు తీసుకున్నవారికి సచివాలయాల ద్వారా వాలంటీర్లు సంతకాలులేని నోటీసులను లబ్ధిదారులకు అందించడం ఆశ్చర్యం కలిగి స్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రక్రియ చేపట్టారు. ఈ కుదింపు కార్యక్రమం ఈ పాటికే జరిగిపోయింది. మరోవైపు జనవరి 1నుంచి ఫించన్లు పెంచడం, కొత్తవారికి అరకొరగా ఇచ్చి ప్రచారం చేసుకోవడంలో భాగంగా ఉన్నవారికి ఊడపీకడం జరుగు తోంది .ఒక్క కందుకూరు, మండలంలోని వివిధ గ్రామాల్లో ఇప్పటివరకు 12వేలకు మంది కిపైగా ఫించనుదారులు ఉన్నారు. వారిలో వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, వివిధ రకాల ఫించన్లు అందిస్తూ వచ్చారు. కందుకూరు పట్టణంలో 17సచివాలయాల్లో 40నుంచి 60వరకు ఉన్న ఫించన్లు తొలగించినట్లు సమాచారం .ఏకంగా మున్సిపల్ కమీషనర్ పేరుతో సంతకం లేకుండా లబ్ధిదారులకు నోటీసులు పంపించడంగమ నహారం. ఇలాగే రూరల్ గ్రామాల్లో కూడా తొలగించేందుకు రంగం సిద్ధం చేశారు. ఇక కందుకూరు పట్టణం, రూరల్ మండలంలో 27,671రేషన్ కార్డులు ఉన్నాయి. ఇందులో 2వేలకు పైగా తొలగిస్తున్నట్లు సమాచారం.

కొత్తగా 500నుంచి 1000లోగా కొత్త వారికి ఇస్తున్నట్లు తెలియవచ్చింది. గుడ్లూరు మండలంలో 7,783మందివృద్దాప్య ఫించను లబ్ధిదారులున్నారు. వీరిలో 230 మందిని భోగస్ లబ్ధిదారుల పేరుతో తొలగించనున్నారు. అయితే అధికారులు 82మందికి మాత్రమే నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నారు. ఆ మండలంలో 15,606మందిరేషన్ కార్డుదారులున్నా రు. ఇందులో 1500పైగా తొలగిస్తున్నారని ఆరోపణను వినిపిస్తున్నాయి. ఉలవపాడుమండలంలో 8,196మంది ఫించను దారులు, 14618మంది తెల్లకార్డు దారులు ఉన్నారు. 10శాతం పైగా కోతవిధించినట్లు సమాచారం. వలేటివారిపాలెం మండలంలో 11వేల కార్డుదారులు ఉంటే ఆ మండలంలో 6,541మంది వివిధ వర్గాలకు చెందిన ఫించను దారులున్నారు. ఇందులో కేవలం 95మందికి మాత్రమే నోటీసులు ఇచ్చినట్లు చెబుతున్నా కుదింపు సంఖ్య భారీగానే ఉంది. ఇక రేషన్‌కార్డులు అయితే కనపడకుండా 1000కి పైగారద్దు చేసే కార్యక్రమం చేపట్టారు. లింగ సముద్రం మండలంలో 6,850మంది ఫించను దారులుండగా కేవలం70మందికే నోటీసులు ఇచ్చినట్లు చూపిస్తూ 250కి పైగా లబ్ధిదారులను జాబితాలో లేకుండా చేసినట్లు సమాచారం. కొత్తవారికి 50 మందికి మాత్రమే ఫించన్లు విడుదల చేసనట్లు చెబుతున్నారు. ఆ మండలంలో 11,842మంది తెల్లకార్డు దారు లున్నారు. 800పైగా తొలగించి కేవలం పదుల సంఖ్యలో కార్డులు మంజూరు చేసినట్లు సమాచారం. ఇంటి పన్నులు, విద్యుత్ వాడకం, 12గదుల లోపల ఇళ్లు, తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని వీలైనంతవరకు లబ్ధిదారుల జాబితాను కుదించాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది. గత రెండు నెలలుగా కసరత్తు చేసి రద్దుజాబితాతోపాటు కొత్త జాబి తాను సిద్ధం చేశారు. లబ్ధిదారులకు నోటీసులు రావడంతో కొన్నిచోట్ల అధికారపార్టీ నేతలను నిలదీస్తున్నారు. మరికొందరు నేతలు సమాదానం చెప్పలేని స్థితిలో ఉన్నారు. కొత్త సంవత్సరంలో భారీ కోతతో లబ్ధిదారులకు ప్రభుత్వం స్వాగతం పలుకుతోంది. వైసీపి నేతలకు కొంత ఇబ్బంది కలిగే పరిస్థితి ఎదురవుతోంది.

## జీజీహెచ్‌లో కరోనా వార్డు ఏర్పాటు




**నెల్లూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచంలో మళ్ళీ వ్యాపిస్తోన్న ఒమిక్రాన్ కరోనా కొత్త తరహా వేరియంట్ బిఎఫ్-7 కల, కలం రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఈ తరహాలో వేరియంట్ గుజరాత్, ఒరిస్సాల్లో ప్రవేశించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రత్తమైంది. వైద్యశాఖకు తగిన ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలు నెల్లూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు శనివారం అందాయి. దీంతో తక్షణమే పల్మనాలజీ బ్లాక్‌లో 50 పడకలతో కూడిన ఒక వార్డును కరోనా రోగుల కోసం సిద్ధం చేశారు. ఒక వేళ రోగులు అడ్మిట్ అయితే ఏమేమి వసతులు కల్పించాలో అన్నింటినీ అక్కడ ఏర్పాటు చేస్తున్నారు. మంచాలు, బెడ్‌షీట్లును సిద్ధం చేశారు. కొళాయిలు చెక్ చేసి మరమ్మత్తులు చేయిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ అయిన డాక్టర్ ఎస్‌కే.కాళేషాభాష మాట్లాడుతూ కరోనా గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కేసులు వచ్చినా పెద్దగా ప్రభావం ఉండదన్నారు. అయితే మాస్క్‌లు ధరించడం, తరపూ చేతులు శుభ్రపరుచుకోవడం చేయాలన్నారు. రద్దీగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుందన్నారు. కేసులు వచ్చినా గత అనుభవాలను బట్టి ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆక్సిజన్ ప్లాంట్లు సిద్ధంగా ఉన్నాయనితెలిపారు. ప్రజలకు ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు.

## జగనన్న కాలనీ పనులు వేగవంతం చేయండి



నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త: శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. హౌసింగ్‌డే కార్యక్రమంలో భాగంగా అక్కచెరువు పాడులోని జగనన్న కాలనీ లేఅవుట్‌ను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ల అలసత్వంతో నిర్మాణ పనులు నిదానంగా జరుగుతున్నాయని, త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్దిదారుల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న గృహాలలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. కాలనీలో మంచినీటి బోరింగ్ ఏర్పాటు పనులు వెంటనే ప్రారంభించాలని పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులకు చెప్పారు. సచివాలయం అమెనిటీస్ కార్యదర్శులు లేఅవుట్‌ల నిర్మాణ పనుల్లో పూర్తి స్థాయిలో విధులు నిర్వర్తిస్తూ అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్, వీధి దదీపాలు, మంచినీరు, డ్రైన్లు, రోడ్డు మార్గాలు వంటి మౌలిక సదుపాయాలను కల్పించి లబ్దిదారులకు గృహాలను త్వరితగతిన కేటాయించాలని ఆదేశించారు. హౌసింగ్ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులు, నగరపాలక సిబ్బంది పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన వాకర్స్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సభలు



**నెల్లూరు, డిసెంబరు24 ప్రభాతవార్త-విద్య** వాకర్స్ ఇంటర్నేషనల్ 31వ యాన్యువల్ కన్వెన్షన్ సభలు నగరంలోని స్థానిక కస్తూరిదేవి గార్డెన్స్‌లో శనివారం అతిరధులు సమక్షంలో అట్టహాసంగా ప్రారంభమైయా య్యి. రెండు రోజు లపాటూ జరుగనున్న ఈ కార్యక్రమంలో తొలిరోజు రాష్ట్రవ్యవసా యశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలచేసి లాంచనంగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు నగరంలో ఇలాంటి కార్యక్రమాలు జరగటం సంతోషదాయకమన్నారు. ఆరోగ్యకర సమాజంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రతిఒక్కరు విధిగా నడక, వ్యాయామాలను వారి జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. తమ అదినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఇంటింటికి ప్రభు త్వ కార్యక్రమాలు ద్వారా అందరు నాయకులు ఉదయాన్నే వాకింగ్ నేరు చ్కోవటం జరిగిందన్నారు. రాష్ట్రం లో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించటంలో వాకర్స్ ఇంటర్నేషనల్స్ అగ్రస్థానంలో ఉందని తెలి పారు. అలాగే పేదలకు సేవా కార్యక్రామలు చేయ టంలోనూ ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాకర్స్ స్పందించిన తీరు అభినందనీయమన్నారు. ఇటువంటి మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్న వాకర్స్‌కు ప్రభుత్వ సహకారం ఎల్లపుడు ఉంటుందని స్పష్టంచేశారు. బవిష్యత్‌లో మరన్ని ఉత్తమ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అలాగే వాకర్స్ ఇంటర్నేషనల్ లోఉంటూ ఉతమ్త సేవలు అందించిన నేతాజీ సుబ్బారెడ్డిని ఆయన ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం ఉతమ్త సేవలు అందించిన వారికి బహుమతు లు, జ్ఞాపికలను అందించి స్కరించారు. అనంతరం నేతాజీ సుబ్బారెడ్డి మాట్లాడుతు తనపై నమ్మకంతో ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని స్పష్టంచేశారు. మంత్రి ఇచ్చిన సలహాలలను ఎప్పుడూపాటిస్తూ ప్రజలకు సేవ చేసేందకు వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం సహకరించిన అందరికి ఆయన కృతజ్ఞతలు లెలిపారు. 2023 క్యాలెండర్ ను ఆవి ష్కరించారు. అనంతరం మంత్రి కాకాణిని వాకర్స్ సభ్యులు శాలువాలు కప్పి గజమాలలతో ఘనంగా సత్క రించారు. కాగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలనుండి ఈ సభల్లో పాల్గొనేందుకు పెద్దసంఖ్యలో వాకర్స్ కస్తూ రిబా ప్రాంగణానికి చేరుకోవటంతో ఆప్రాంతం కిక్కిరిపోయింది. ఈ కార్యక్రమంలో విఆర్‌సివాకర్స్ అసో సియేషన్, ఎసీసుబ్బారెడ్డి వాకర్స్ అసోసియేషన్ సబ్యులు , తదితరులు పాల్గొన్నారు.

## విఆర్‌ఒలపై పనిఒత్తిడి తగ్గించండి- తహసిల్దారుకు వినతి



**కోవూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాలలో పనిచేస్తున్న గ్రామ రెవిన్యూ అదికారులకు పని ఒత్తిడి తగ్గించడమే కాకుండా నిర్దేశించిన వేళలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోవూరు మండల గ్రామ రెవిన్యూ అధికారుల సంఘం శనివారం సాయింత్రం కోవూరు తహసిల్దారు పద మ్రజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా అసోసియేషన్ నాయకులు అశోక్‌రెడ్డి మాట్లాడుతు విఫరీమైన పని ఒత్తిడి కారణంగా అనేక మంది విఆర్‌ఒలు రాష్ట్రంలో మృత్యువాత పడ్డారని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకొని విఆర్‌ఒలకు పనివేళలు ఉదయం 10.30 గంటల నుండి 5 గంటల వరకు మాత్రమే పనిచేసేలా చూడాలన్నారు. అత్యవస సమయాలలో 24 గంటలు అందుబాటులో ఉంటామన్నారు.ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు నాగేశ్వరరావు, శ్రీనివాసులురెడ్డి, ప్రసాద్‌రావు,జైరాజ్,సుజాత, రమణమ్మ, తదితరులున్నారు.

## కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత నారా చంద్రబాబునాయుడుదే టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కాపు నేత మలిశెట్టి



**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు దక్కిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, కాపు నేత మలిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 5 శాతం రిజర్వేషన్ సమంజసమేనని కేంద్రం ప్రకటనకు చంద్రబాబుకు ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. 2019 టిడిపి ప్రభుత్వ పాలనలో కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చంద్రబాబు నాయకత్వంలో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన కాపుల బాంధవుడు చంద్రబాబునాయుడు అని కొనియాడారు. ఎ కులానికైనా ఎబిసి రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి అవసరం లేదని తాజాగా కేంద్రం ప్రకటించిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో, విద్యాసంస్థలలో కాపులకు రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి వుందని కేంద్రం స్పష్టం చేసిందన్నారు. కాపులకు ఇచ్చిన రిజర్వేషన్ సమంజసమేనని కేంద్ర ప్రకటనకు కాపులందరూ చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలపాలన్నారు. కాపులకు ఇచ్చిన మాటకు కట్టుబడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన తెలిపారు. రానున్న ఎన్నికలలో కాపులందరూ టిడిపికి మద్దతుగా వున్నారని, కాపుల ఓట్లు చంద్రబాబుకేనని మలిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు.

## పరకొండపాడు గ్రామంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం'



**గుడ్లూరు,డిసెంబరు 24, ప్రభాతవార్త :** గుడ్లూరు మండలం రాళ్లపాడు గ్రామంలో టీడీపీ ఆధ్వర్యంలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో పార్టీ నేతలు ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకోవడంతో పాటు జగన్‌మోహన్‌రెడ్డి అస్తవ్యస్తమైన పరిపాలన గురించి వివరించారు. చివరగా గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను, వేరే ఏ ప్రభుత్వం కూడా తీసుకురాలేదన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ఎంతో పాటుపడ్డారని, వారికి రాజకీయంగా అనేక అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం అణగారిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తుందని విమర్శించారు. ఆయా వర్గాల కోసం వైసీపీ ప్రభుత్వం కొత్తగా చేసింది ఏమి లేదని, ఇది వరకే అమలవుతున్న పథకాలను కూడా నిలిపివేయడం దారుణమని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వానికి తెలుగుదేశం ప్రభుత్వానికి మధ్య చాలా తేడా ఉందని, ప్రజలంతా ప్రస్తుత పరిస్థితుల్లో మళ్లీ చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ప్రజలు కూడా వాస్తవాలను గ్రహించి ఈసారి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రావుల ఆదిశేషయ్య, అల్లం సుమతి, సూరి, మండల నాయకులు క్లష్టర్ ఇంఛార్జి ఉమ్మనేని సుబ్బారావు, నియోజకవర్గ బీసీసెల్ అధ్యక్షులు మద్దసాని కృష్ణ, నాయకులు గుత్తా మాలకొండయ్య, పువ్వాడి వేణుగోపాల్, ఇతర నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు క్రిస్మస్‌కు సర్వం సిద్ధం



**మనుబోలు, డిసెంబరు 24 ప్రభాతవార్త:** నేడు క్రిస్మస్ పండుగ జరుపుకునేందుకు క్రైస్తవ కుటుంబాలు, చర్చిలు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. డిసెంబరు 25వ తేది క్రైస్తవులకు క్రిస్మస్ పండుగ అతి ముఖ్యమైన పండుగ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ఏడాది క్రిస్మస్ ఆదివారం రావడం గమనార్హం. లూతరన్ బాప్టిస్ట్ ఆర్‌సియం, పిఎల్ఎఫ్ అనేక మందిరాలలో, చర్చిలలో పెద్దఎత్తున అలంకరణ చేశారు. చర్చిలపైన స్టార్‌లు ఏర్పాటు చేశారు. ఏసు ప్రభువు పుట్టుక ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటికే క్రైస్తవులు ఘనంగా పండుగను నిర్వహించుకునేందుకు సర్వం సిద్ధం చేసుకున్నారు. పాస్టర్లు ఆదివారం రోజు చర్చిలలో క్రిస్మస్ ఆరాదనలలో నిమగ్నమవుతారు. శనివారం రాత్రి పాస్టర్ రెవ.స్లాండ్లీ ఆధ్వర్యంలో చర్చి ఆరాదన ఘనంగా జరిగింది.

## క్రిస్మస్ వేడుకలకు చర్చీల ముస్తాబు

**కోవూరు,డిసెంబరు 24ప్రభాతవార్త :** కోవూరులోని ప్రధాన రహదారిలో ఉన్న కోవూరుప్రధాన చర్చి క్రిస్మస్ వేడుకలకు పూర్తిస్థాయిలో ముస్తాబు అవుతుంది. ఆదివారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వంద ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ చర్చిని విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించేలా నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మీనగర్, లేగుంటపాడు, పాటూరు, గంగవరం, పోతిరెడ్డిపాలెం లో ఉన్న చర్చిలను విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించేలా చర్యలు తీసుకున్నారు.

# చంద్రబాబు పర్యటన వైసిపి నేతల్లో దడపుట్టించాలి



**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కావలి పర్యటన వైసిపి నేతల్లో దడ,భయం పుట్టించేలా విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర తెలిపారు. కావలి పట్టణంలో శనివారం చంద్రబాబు పర్యటన విజయవంతంపై విస్తృతంగా సన్నాహక సదస్సు సమావేశాలు నిర్వహించారు. విజయవంతం చేసేందుకు నాయకులకు, క్లస్టర్ ఇన్‌చార్జులకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులలో బీద రవిచంద్ర మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాకరంగా చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి అన్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రజలు బాగా ఆకర్షిం చారన్నారు. చంద్రబాబు సభలకు జనం నీరాజనం పలకడంతో వైసిపి నేతలకు గుబులు పుట్టిందన్నారు. భయమేసిందన్నారు. జగన్‌రెడ్డి ఇక ఇంటి బాట తప్పదన్న సంకేతాల్ని ప్రజలు ఇస్తున్నారన్నారు. అందుచేత కావలి పట్టణంలో ఈ నెల 29వ తేది జరుగుతున్న చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయాలన్నారు. టిడిపి పార్టీ జెండాలతో కనులపండుగ వాతావరణాన్ని కావలి పట్టణంలో కల్పించాలన్నారు. పర్యటన పూర్తయ్యేంత వరకు ఎటువంటి చిన్నపాటి తప్పులు కూడా చోటు చేసుకోకుండా నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జులు సమన్వయంతో పాటుపడాలన్నారు. ప్రతిష్టాకరంగా తీసుకోవాలన్నారు. అనంతరం గ్రామాల వారీగా నాయకులతో బీద రవిచంద్ర, మాలేపాటి సుబ్బానాయుడులు సమీక్షలు నిర్వహించారు. పట్టణ నాయకులతో ప్రత్యేకంగా చర్చించారు. ఈ సదస్సులలో టిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మహిళలు పాల్గొన్నారు.

# తహసిల్దారు కార్యాలయంలో రైతులకు పట్టాల పంపిణ



**కొడవలూరు డిసెంబర్ 24 ప్రభాతవార్త :** వైఎస్‌ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు.. భూరక్ష పథకంలో రికార్డులు ఎవ్వరు తారుమారు చేయకుండా భూసర్వేలో దేశానికి ఒక దిక్సూచిగా రాష్ట్ర నిలువాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రారంభించారు అని డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు పేర్కొన్నారు. కొడవలూరు మండలంలోని తహసీల్దారు కార్యాలయం నందు శనివారం ' భూ హక్కు..భూరక్ష ' పథకంలో సమగ్ర రీ - సర్వేలో భాగంగా మండలంలోని రామన్నపాలెం, నాయుడుపాలెం, అలూరుపాడు, బసవాయపాలెం, గుండాలమ్మపాలెం, వెంకన్నపురం, దామేగుంట, నార్త్ రాజుపాలెం గ్రామాలకు చెందిన రైతులకు పట్టాల పంపిణి కార్యక్రమాని మండల తహసిల్దారు ఎం. రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు విచ్చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 9 గ్రామలను రి- సర్వే పూర్తి చేసిన ఘనత కొడవలూరు మండలానికి దక్కతుందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా భూసర్వే జరగక, ఊరికి, ఊరికి మధ్య అన్నదమ్ముల మధ్య భూవివాదాల కారణంగా కుటుంబాలు, ఊర్లు విడిపోయిన సందర్భాలు ఉన్నాయని వెల్లడించారు. ఇటువంటి సమస్యలకు శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమ చేపట్టారని తెలిపారు. ఈ కార్యక్రమాని దిగ్విజయంగా పూర్తి చేస్తున్నా తహసీల్దారుకు, డిప్యూటీ తహసీల్దారులకు, సర్వేయర్లుకు రెవిన్యూ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. రెవెన్యూ సిబ్బందికి రైతులు సహకరించాలని ఈ కార్యక్రమాని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ముఖ్యమంత్రి చేపట్టిన ఈ కార్యక్రమంలో రైతులు భాగస్వాములుగా ఉండాలని కోరారు. ఈ కారక్రమంలో ఎంపీడీవో పి. సుబ్రహ్మణ్యం, డిప్యూటీ తహసిల్దార్లు జి. మల్లికార్జున్, మధు, ఆర్ఐ చాణిక్య, వి.ఆర్.వోలు, మండల సర్వేయరు, అసిస్టేంట్ సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది, వైకాపా మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచ్‌లు, గ్రామ రైతులు తదితరుల పాల్గోన్నారు.

# క్రిస్మస్ వేడుకలకు చర్చీల ముస్తాబు

















ఫోటోలు: నందా మాల్యాద్రి

## పెన్షన్లు తొలగింపుకు నిరసనగా టిడిపి ఆందోళన



**బుచ్చి డిసెంబర్ 24 ప్రభాతవార్త:** పెన్షన్లు తొలగింపుకు నిరసనగా బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య మాట్లాడుతు కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదేశానుసారం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో వందలాది మంది వృద్దులు,వితంతులు పెన్షన్లు తొలగిస్తు నోటీ సులు ఇవ్వడం దారుణమని వారు ఖండించారు. అనాదిగా వస్తున్న పెన్షన్లను అనేకరకాల కుంటి సాకులు చెప్పి తీసివేయడం ఏమిటని వారు ప్రశ్నించారు.ఇంటి కొలతలకు పెన్షన్‌కు సంబంధం ఏమిటని వారు ప్రశ్నించారు. పెన్షనే ఆధారంగా బ్రతుకున్న వారి కడుపులు కొట్టడం దారుణమని వారు ఖండించారు.ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాయలంలో వారు వినతి పత్రం సమర్పించారు.ఈకార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య, వింజం రామానాయుడు,కావలి వెంకటేశ్వర్లు,జిల్లా బిసి సంఘం నాయకులు బత్తల హరికృష్ణ,దుగ్గిశెట్టి హరినాద్,నెల్లూరు దయాకర్‌రెడ్డి, మైనార్టీనాయకులు అక్తర్,దశరద్, తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గిరిజన కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ



**బిట్రగుంట, డిసెంబరు 24 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంట గిరిజన కాలనీలోని కుటుంబాలకు శనివారం కాంద్ర సతీష్‌నాయుడు యువనేస్తం ద్వారా దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. దాత సమకూర్చిన దుప్పట్లను గ్లోబల్ విద్యాసంస్థ అధినేత సాదనాల దామోదర్‌నాయుడు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శీతాకాలంలో చలిగాలులకు గిరిజనులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని కాంద్ర సతీష్‌నాయుడు దృష్టికి తీసుకుపోగా ఆయన స్పందించి వీటిని అందజేయడం హర్షించదగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన జాగృతి వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బాపట్ల వెంకటపతి, జయంపు కనకయ్య, పీట్ల ప్రత్యూష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణభారతి ట్రస్టు ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం



**సంగం డిసెంబర్ 24 ప్రభాతవార్త:** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో సోమవారం ఉదయం 9 గంటలకు స్వర్ణభారతి ట్రస్టు ఆద్వర్యంలో కంటివైద్యశిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి తెలిపారు.ఈ శిబిరం పంచాయితీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అవసరమైన వారికి అదే రోజు కంటి ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈకార్యక్రమంలో కంటి వైద్యనిపుణులు పాల్గొంటారని చెప్పారు.

## ఉదయగిరిలో ప్రీ క్రిస్మస్ వేడుకలు

**ఉదయగిరి డిసెంబర్ 24 ప్రభాతవార్త:** ఉదయగిరి తెలుగుబాప్టిస్టు సంఘం ప్రీ క్రిస్మస్ వేడుకలలో బాగంగా ఉదయగిరి బస్టాండ్ సెంటర్‌లో పిలల్లచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్బంగా ఉదయగిరి సి.ఐ వి.గిరిబాబు,ఎస్ఐ జి .అంకమ్మ ఆద్వర్యంలో ఉదయగిరి ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతు కాౄండిల్‌లైట్ సర్వీస్ నిర్వహించారు. ఈ సందర్బంగా పాల్గొన్న ప్రజలందరికి ఉదయగిరి తెలుగు

## క్రిస్మస్ ఫుట్‌బాల్ పోటీలు



**బిట్రగుంట, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలులోని రైల్వే ఇంగ్లీషు మీడియం క్రీడా మైదానంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ నిర్వహించారు.ఈ క్రీడను మండల వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు ప్రారంభించారు. దాతల సహకారంతో పర్వదినాలను పురస్కరించుకొని క్రీడలను ప్రోత్సహించడం ఎంతైనా అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన దాతల్ని, పాల్గొన్న క్రీడాకారులను ఆయన అభినందించారు.

## దివ్యాంగుల పెన్షన్‌లను అర్దరహితంగా తొలగించొద్దు



**కావలి రూరల్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మూగ, చెవుడు, గుడ్డి, కుష్టి, శారీరక, మానసిక తదితర దివ్యాంగులకు ప్రతి నెల ఇచ్చే పెన్షన్‌లను అర్దపర్దం లేకుండా అర్దరహితంగా తొలగించవద్దని అఖిల భారత వికలాంగుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ దివ్యాంగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో శనివారం దివ్యాంగులతో కలిసి మండవ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాల్లోని ముఖ్యమంత్రులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పాలనలో 35 రూపాయలతో ప్రారంభమైన దివ్యాంగుల పెన్షన్ నారా చంద్రబాబునాయుడు పాలనలో 75 రూపాయలు, డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాలనలో 200 రూపాయలు మళ్లీ చంద్రబాబునాయుడు పాలనలో 2 వేల రూపాయల నుండి 3 వేల రూపాయలు వరకు ఇవ్వడం జరిగిందన్నారు. ఆ మహానుభావులు దివ్యాంగులను గుర్తించి ఆదుకున్నారన్నారు. భూమి, ఇల్లు, ఆస్తులు, ఉద్యోగాలు, కుటుంబ సంపాదనలతో సంబంధం లేకుండా దివ్యాంగులు సమాజంలో అవమానాలు పడకుండా వారికి పెన్షన్ ఇచ్చారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెన్షన్ పథకాన్ని అపహాస్యం చేసి ఎన్నో నిబంధనలు పెట్టడం తగదన్నారు. జగన్మోహన్‌రెడ్డి దివ్యాంగులకు అండగా వుండే గౌరవాన్ని పెన్షన్‌ను తొలగించవద్దని ప్రార్దిస్తున్నామన్నారు. కొత్త నిబంధనలతో దివ్యాంగులకు పెన్షన్ తొలగించవద్దని తెలిపారు. దివ్యాంగులకు పెన్షన్లు తొలగిస్తే దివ్యాంగులందరం నిరాహారదీక్షకైనా వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నేతలు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఇదేమి ఖర్మ రాష్ట్రానికి

**వింజమూరు,డిసెంబర్24ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని బుక్కాపురం, తొగటపాళెం, చంద్రపడియ గ్రామాల్లో సోమవారం ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి ఆధ్వర్యంలో నిర్వహిస్తారని మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు ఉదయగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లినేని వెంకటరామారావు, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి , మాజీ జడ్పీ ఛైర్మెన్ చెంచలబాబు యాదవ్‌లు పాల్గొంటారన్నారు. కావున పార్టీ రాష్ట్ర , పార్లమెంట్, మండల అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## బాధిత కుటుంబానికి భీమా సొమ్ము



**వింజమూరు,డిసెంబర్24ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని తక్కెళ్ళపాడు ఎస్సీ కాలనీకి చెందిన అక్కిదాసరి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. ఆమెకు మంజూరైన వైఎస్‌ఆర్ భీమా సొమ్మును శనివారం వింజమూరు సర్పంచ్ నల్లగొండ్ల సృజన, ఊటుకూరు మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్యలు జయమ్మ తనయుడు ప్రసాద్‌కు 10వేల రూపాయల నగదు చెక్కును అందజేశారు. మిగిలిన 90వేల రూపాయల సొమ్ము బ్యాంక్ ద్వారా అందజేస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగిరెడ్డి తదిదతరులు పాల్గొన్నారు.

## కోతుల బెడద నుంచి కాపాడండి



**వింజమూరు,డిసెంబర్24ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని లెక్కలవారిపాళెం , సాతానువారి పాళెం గ్రామాల్లో కోతుల బెడద నుండి ప్రజలను, పంటలను కాపాడాలని గ్రామస్తులు కోరారు. పంచాయతీ పరిధిలో కోతుల వలన పంటలను ధ్వంసం చేస్తున్నాయని , కోతులు ఇళ్ళలోకి చొరపడి వస్తువులను చెల్లాచెదరు చేస్తూ , పిల్లలపై వస్తున్నాయన్నారు. ఈ కోతులు సాగుచేసి ఉన్న కూరగాయల తోటలను ధ్వంసం చేస్తూ ఇబ్బంది కల్గిస్తూ నష్టం చేస్తున్నాయన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి కోతులనుండి తమ పంటలను కాపాడాలని రైతులందరూ ముక్త కంఠంతో కోరుతున్నారు.

## క్రిస్మస్ సందర్భంగా ముస్తాబైన చర్చ్‌లు



**వింజమూరు,డిసెంబర్24ప్రభాతవార్త:** క్రిస్మస్ దినాన్ని పురస్కరించుకొని వింజమూరులోని చర్చిలు రంగురంగుల లైట్లతో , విద్యుత్‌కాంతులతో ముస్తాబయ్యాయి. పట్టణంలోని చాకలికొండ రోడ్డు సమీపంలోని చర్చ్, అశోక్‌నగర్, ఆర్టీసి బస్టాండ్, పెట్రోల్ బంక్‌కు సమీపంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. శనివారం సెమీ క్రిస్మస్‌ను ఘనంగా నిర్వహించారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**కందుకూరు,డిశంబర్24,ప్రభాతవార్త:** విదు ్యత్ షాక్‌తో ఓ వ్యక్తి మృతిచెందారు.పట్టణంలోని ఓవి రోడ్డు బిసి హాస్టల్ వద్ద ఓ కంటైనర్ లారీ రివర్స్ చేయబోతుండగా విద్యుత్ తీగలు తగిలి మృతి చెందారు.ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కొందరు వ్యాపారులు రోడ్డు పక్కనరగ్గులు,దుప్పట్లు విక్రయిస్తున్నారు.వారు ఆ కంటైనర్ లారీలో నిద్రిస్తున్నారు.తెల్లవారుజామున వారిలో నలుగురుటీ తాగడానికి బయటకు వెళ్లగా ఒకరు ఆ లారీని వెనక్కి మళ్లించే క్రమంలో విద్యుత్ తీగలు తగిలాయి.లారీమొత్తానికి విద్యుత్ సరూ ్యట్ కావడంతో ఆ డ్రైవర్ మృతిచెందారు.ఉత్తర ప్రదేశ్‌కు చెందిన హసీన్ మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు.

## పంట కాలువలు పూడ్చి వేస్తున్నారు



**కోవూరు,డిసెంబరు 24ప్రభాతవార్త :** కోవూరు చెరువుకు సంబంధించి దుంపల కాలువ దానికి సంబంధించిన పలు చీలిక కాలువలను ఎక్కడికక్కడ పలువురు రైతులు నీరు పారుదల లేకుండా ఆపివేస్తున్నారని, ఈ విషయంలో అధికారులు తగు చొరవ తీసుకోవాలని ఆ ప్రాంత రైతులు శనివారం కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువు పూర్తిగా నిండి ఉందని, దీనికి తోడు దుంపల కాలువ పూర్తిగా ఆక్రమణకు గురికావడంతో నీరు పారుదల లేదని, దీనిని దృష్టిలో పెట్టుకుని యుద్ధప్రాతిపదికన ఈ కాలువలకు పూడిక తీసేలా తగు చర్యలు తీసుకోవాలని రైతులు తహసీల్దార్‌ను కోరారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని రైతులకు తెలియజేశారు.

## తప్పనిసరిగా మందులు తీసుకోవాలి



**కోవూరు, డిసెంబరు 24ప్రభాతవార్త :** బీపీ , షుగర్ వంటి ధీర్ఘకాలిక రోగులు క్రమం తప్పకుండా మందులు వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్ తెలిపారు. కోవూరు మండలం కోవూరు గ్రామ సచివాలయం-3 పరిధిలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రస్తుతం కరోనా వ్యాధి ముంచుకొస్తున్న వేళ ప్రతి ఒక్కరూ ఈ వ్యాధి నిర్మూళనకు మాస్కులు ధరించి వైద్యుల సలహాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో పాటూరు విద్యార్థిని వెంకట ప్రవీణ బహుమతి



**కోవూరు,డిసెంబరు 24ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా స్థాయిలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వకృత్వ పోటీల్లో కోవూరు మండలం పాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని వెంకట ప్రవీణ బహుమతి సాధించారు. ఈ మేరకు జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ చేతుల మీదుగా ఆ విద్యార్థిని అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జుల్ఫికర్ ఆలీ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని ప్రవీణ శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వినియోగదారుల హక్కులు సత్వరమే కమిషన్ ద్వారా న్యాయాన్ని ఎలా పొందాలి అనే అంశంపై ప్రసంగించి పలువురు మన్ననలు పొందారన్నారు. జిల్లా స్థాయిలో బహుమతి రావడం పట్ల ఆ విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు వేంగళ్‌రావు నగర్‌లో పేదలకు అన్న, వస్త్రస దానం



**నెల్లూరు టౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వెంగళ్‌రావునగర్ బి బ్లాక్, పార్కు సెంటర్‌లో ఆదివారం ఉదయం 11 గంటలకు క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుగుతాయని మాలమహానాడు రాష్ట్ర ప్రెసిడెంట్, సౌత్ సెంట్రల్ రైల్వే డీఆర్‌యుసీసీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య తెలిపారు. ఈ వేడుకలలో భాగంగా పేదలకు వస్త్రదానం, అన్నదానం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నెల్లూరు గ్రామీణ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, గడ్డం లక్ష్మీ, ప్రసన్న, జి.వేణుగోపాల్, విజయ పాల డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, నగర మేయర్ స్రవంతి, డిప్యూటీ మేయర్ కుమార్ యాదవ్, మాజీ ప్రణాళికా బోర్డు సభ్యులు వై.వి.రామిరెడ్డి, యేసునాయుడు, ఉదయగిరి నరసింహగౌడ్, వెంకటేశ్వర్లు, తాటి వెంకటేశ్వర్లు, తదితర ప్రజా ప్రతినిధులు, దళిత నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

## రేపు రాపూరులో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి పర్యటన

**రాపూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త:** వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి సోమవారం రాపూరు మండలంలో పర్యటించనున్నట్లు రాపూరు యంపీపీ చెన్ను బాలకృష్ణా రెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా ఉదయం 9 గంటలకు రాపూరు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన టాబ్స్‌ను పంపణీ చేస్తారు. అనంతరం ఉదయం 10.30గంటలకు అకిలివలస పంచాయితీలో గడప,గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా అకిలి వలస గ్రామంలో పర్యటిస్తారని ఆయన తెలిపారు.

## రేపు రాపూరులో టిడిపి ఇదేం ఖర్మ..మన రాష్టానికి

**రాపూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరులో సోమవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ..మన రాష్టనికి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రాపూరు టౌన్ పార్టీ ఆధ్యక్షుడు షేక్ ముక్తియార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వెంకటగిరి శాసన సభ్యుడు కురుగోండ్ల రామకృష్ణ, మండల పార్టీ కన్వినర్ దందోలు వెంకటేశ్వర రెడ్డి, పార్టీలోని ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మైనార్టీ స్కాలర్‌షిప్ రద్దు సరికాదు




**బుచ్చి డిసెంబర్ 24 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మౌలానా ఆజాద్ స్కాలర్షప్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం తగదని ఆవాజ్ మండల కార్యదర్శి షేక్ మునీర్ అహ్మద్ విలేఖర్ల సమావేశంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం సిఐటియు కార్యాలయంలో ఆయన మాట్లాడుతు మైనార్టీల దాడుల్లో భాగంగా చదువుకు దూరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్‌షిప్ రద్దు చేస్తుందని అన్నారు.రాబోయే రోజుల్లో కింది తరగతుల విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్ రద్దు చేసే అవకాశం ఉందని,దీనిని మైనార్టీలందరు కలిసి కట్టుగా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్ రద్దు ప్రకటనను విరమించుకోవాలని లేకుంటే దశలవారీగా ఆందోళన చేస్తామని అన్నారు. ఆందోళనలో భాగంగా ఈనెల 26 వ తేది సోమవారం తహసిల్దారు కార్యాలయం వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో మండలంలోని మైనార్టీ నాయకులందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలునిచ్చారు. ఈకార్యక్రమంలో అద్యక్షులు షేక్ జానీభాషా, సహాయ కార్యదర్శి ఎస్‌కె బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా గుడ్డ సంచుల్ని పంపిణీ చేసిన జెవివి



**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ రైతు బజారు వద్ద శనివారం ఉచితంగా గుడ్డ సంచుల పంపిణీ కార్యక్రమం చేపట్టింది. ఎల్.గుణశేఖర్‌రెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గుణశేఖర్‌రెడ్డి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని కుటుంబ సభ్యులు జనవిజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యంలో గుడ్డ సంచుల్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జెవివి గౌరవాధ్యక్షులు, వివిధ సంఘాల బాధ్యులు డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలన్నారు. ప్లాస్టిక్‌ను నిషేధిస్తూ గుడ్డ సంచుల్ని ఉపయోగిస్తూ పర్యావరణాన్ని కాపాడాలన్నారు. కరోనా వైరస్ కొత్తరకం వేరియంట్ బిఎఫ్ 7 విజృంభిస్తూ ప్రపంచాన్ని వణికిస్తోందన్నారు. అందువల్ల ప్రజలు మళ్లీ మాస్కులు ధరించి కోవిడ్ నియమ నిబంధనలు పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, ఉపాధ్యక్షులు పాపిశెట్టి జానకిరాం, ఆకుల రమణయ్య, కందికట్టు నారాయణ, షేక్ ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, జి.కళ్యాణి, చాకలకొండ శారద, యుటిఎఫ్ నాయకులు బి.శ్రీదేవి, పొన్నగంటి మాధవ, బ్రహ్మయ్య, ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సంపత్‌కుమారి, స్నేహలత, భారతి, జెవివి సభ్యులు కర్నాటి సుబ్బారావు, గాదిరెడ్డి మురళీకృష్ణ, రామిశెట్టి సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## వృద్దులకు దుప్పట్లు పంపిణీ

**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టు శిక్షణా కేంద్రం వెంగళరావునగర్‌లో కచ్చేరిమిట్ట వాసులు జి.శాంతివర్దన్, వినీల దంపతులు ప్రీక్రిస్మస్ సందర్భంగా శనివారం వృద్దులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా ఈ సంస్థ ద్వారా పేదలకు సేవలు అందించడం సంతోషంగా వుందన్నారు. ఇద్దరు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందజేయడం ఆనందంగా వుందన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర, గౌరవ సభ్యులు యం.అజిత్‌బాబు, కుట్టు శిక్షణ మహిళలు, వృద్దులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డులు కోల్పోయిన బాధితులకు జనసేన అండ



**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త:** రేషన్‌కార్డులు కోల్పోయిన బాధితులకు జనసేన పార్టీ అండగా వుంటూ పోరాడుతుందని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. శనివారం కావలి మున్సిపల్ కార్యాలయ అధికారిని కలిసి రేషన్‌కార్డుల తొలగించిన వివరాలు ఇవ్వాలని జనసేన పార్టీ నేతలు డిమాండ్ చేశారు. మున్సిపల్ కమిషనర్,సంబంధిత సిబ్బంది లేరని ఈ నెల 27వ తేది వస్తే వివరాలు ఇస్తామని అధికారి తెలిపారు. ఈ సందర్భంగా అళహరి మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో అన్యాయంగా రేషన్‌కార్డులు తొలగించబడిన వారు జనసేన పార్టీని సంప్రదించాలని తెలిపారు. రేషన్‌కార్డులు కోల్పోయిన వారి కోసం జనసేన పోరాడుతుందన్నారు. రానున్న ఎన్నికలలో పవన్‌కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలని ఆనాడే ప్రజల సమస్యలు తీరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్య, నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, వర్మ, నాయుడులు పాల్గొన్నారు.

## నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి




**కోవూరు,డిసెంబరు 24ప్రభాతవార్త :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని క్వాలిటీ కంట్రోల్ ఈఈ వేణుగోపాల్ అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం 9 మండలాలకు సంబంధించిన డ్వామా ఏపీవోలు, టీపీలు, ఈసీలతో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులకు సం బ్రంధించి అంచనాలు వేసే విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద చేపట్టే అన్ని పనుల్లో ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి సాగాలన్నారు. అదేవిధంగా ఎంబుక్‌లోనూ , మస్టర్‌లోనూ తేడా ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత టీఏలు అవగాహన చేసుకుని పనుల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్వరలో సీఆర్‌డీ స్థాయిలో కమిటీలు గ్రామాల్లో జరిగే పనులకు పరిశీలనకు రానున్నారన్నారు. డ్వామా ఏపీడీ నిర్మల మాట్లాడుతూ కూలీల శాతాన్ని పెంచేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. గుర్తించిన పనులను అంచనాలు తయారు చేసి ఎన్‌ఐసీలో పారదర్శకంగా నమోదు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఏపీవోల వారీగా పనితీరుపై సమీక్షించారు.

## నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సహకరించాలి



**కోవూరు,డిసెంబరు 24ప్రభాతవార్త :** జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్న గృహ నిర్మాణ లబ్దిదారులు నిర్మాణాలు వేగవంతం అయ్యేలా సహకరించాలని గృహ నిర్మాణ శాఖ డీఈ జగదీశ్వరి తెలి పారు. కోవూరు మండలం గుమ్మలదిబ్బ జగనన్న కాలనీలో శనివారం హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు లబ్దిదారులతో ప్రత్యేకంగా చర్చిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని లబ్దిదారులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ ఏఈ భాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్, వర్ 2 ఇన్‌స్పెక్టర్లు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు.

## జనసేన జిల్లా కార్యాలయంలో ముందస్తు క్రిస్మస్ సంబరాలు




**నెల్లూరు,డిసెంబరు24 ప్రభాత వార్త-విద్య** శనివారం నగరంలోని స్దానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ సంభరాలను ఘనంగా నిర్వహించా రు.ఈ సంబరాల్లో ముఖ్యఅతిదిగా ఆర్‌సిఎం చెర్చ్ ఫాదర్ ప్రవీణ్ పాల్గొని దేవుని సందేశాన్ని వివరిం చారు. సమాజంలోని పాపులను పరిశుద్దులుగా చేసేందుకు ఏసు క్రీస్తు జన్మించటం జరిగిందన్నారు. జనులందరూ సొదరభావంతో మెలుగుతూ రాగద్వేషాలను వదిలి ఇతరుల కష్టాలను పాలుపంచుకోవాలన్నాని కోరారు. క్రీస్తు అడుగుజాడల్లో అందరూ నడుచుకుని సంధోషంగా ఉండాలని ఆయన కోరారు. అనంతరం జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి మాట్లాడుతు ఫాదర్ ప్రదీప్ ఆధ్వర్యంలో తమ పార్టీ కార్యాలయంలో ముందస్తు క్రిస మ్‌స్ సంభరాలను జరుపుకోవటం సంతోషదాయ కమన్నారు.ప్రేమా శాంతిలకు చిహ్నంగా భావించే క్రిస్మస్‌ను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు జిల్లాలోని ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలను తెలిపారు. క్రీస్తు మార్గం అందరికి అనుస రణీయమని ప్రజలు పేమ, కరుణలతో మెలగాలని కోరారు. రాష్ట్రంలో అన్నీ మతాల, ప్రాంతాల, కులాల ప్రజలు వైకాపా పాలనలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, దీనిని నివారించేందకు రానున్న ఎన్నికల్లో త మ అధినేత పవన్‌కళ్యాణ్‌ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆధ్వ ర్యంలో కేక్‌ను కట్ చేసి వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఆర్‌సిఎం చెర్చ్‌ఫాదర్ ప్రదీప్‌ను నాయకులు ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. పార్టీ నగర ప్రధానకార్యదర్శి మీ దూరు వరకుమార్, నాయకులు మున్వర్ బాషా, కలువాయి సుధీర్, కోలా విజయలక్ష్మీ, ఆలియా, హరిరెడ్డి, ఉమాదేవి, అజయ్, అరుణ, రమణ, కరీం పాల్గొన్నారు.

## సచివాలయ కార్యదర్శులు క్రమశిక్షణతో ఉండాలి



**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:** నగరపాలక సంస్థ పరిధిలోని వార్డు సచివాలయం కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ క్రమశిక్షణగా ఉండాలని కమిషనర్ హరిత సూచించారు. స్థానిక 30/1 శంకరన్ కాలనీ వార్డు సచివాలయాన్ని కమిషనర్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. ఆస్తి పన్ను, యూజర్ చార్జీల వసూళ్లలో సచివాలయం కార్యదర్శులు పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అద్దె భవనంలో ప్రస్తుతం ఉన్న సచివాలయ నిర్వహణ సరిగా లేదని, ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. సచివాలయం అద్దె చెల్లించే మొత్తాన్ని అయినా పన్నుల వసూళ్ల రూపంలో రాబట్టాలని సూచించారు. జగనన్న భూ హక్కు పథకంలో భాగంగా రీ సర్వే పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కూకటి ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్‌కళ్యాణ్ పెళ్ళిళ్ళపై జగన్ ప్రస్తావన సిగ్గుచేటు !




**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త** ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, పరిపాలన చేతగాని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పవన్‌కళ్యాణ్ పెళ్ళిళ్ళి విషయం ప్రస్తావించడం సిగ్గుచేటని జనసేన పార్టీ నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి పట్టణం రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్యలు పాల్గొని మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్ మూడు పెళ్ళిళ్ల చేసుకున్నాడని పదేపదే జగన్మోహన్‌రెడ్డి ప్రస్తావించడం సియం కుర్చీకే కళంకమన్నారు. జగన్‌రెడ్డి ముత్తాత వెంకటరెడ్డి రెండు పెళ్ళిళ్లు, జగన్ తాత రాజారెడ్డి రెండు పెళ్లిళ్ల, షర్మిల రెండు పెళ్లిళ్ల చేసుకున్న విషయం తెలియదా అని వారు ప్రశ్నించారు. వైసిపి పార్టీలో తల్లికి, చెల్లికి న్యాయం చేయలేక తరిమేసిన జగన్మోహన్‌రెడ్డి తమ నేత పవన్‌కళ్యాణ్‌ను విమర్శించడం హాస్యాస్పదమన్నారు. పవన్‌కళ్యాణ్ అన్నా, జనసేన పార్టీ అన్నా జగన్‌రెడ్డితో సహా వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు భయంతో వణికిపోతూ చెత్త వాగుడు వాగుతున్నారని వారు దుయ్యబట్టారు. ఇప్పటికే జనసేన పార్టీ ప్రజలకు అండగా వుంటూ అనేక సమస్యలపై పోరాడుతోందని తెలిపారు. రానున్న ఎన్నికలలో పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమని తెలిపారు. సొంత డబ్బుతో ప్రజలకు సాయం చేస్తున్న ఘనత పవన్‌కళ్యాణ్‌కు దక్కిందన్నారు. కావలి నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి జనసేన పార్టీ ప్రత్యేకతను చాటిచెబుతామన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిట్టల్, ఫ్యాన్స్ అధ్యక్షులు ఆలా శ్రీనాథ్, గౌరవాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జనసైనికులు చంటి, వెంకయ్య, లక్ష్మణ్, కాలేషా, మదన్, భాస్కర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం



**పెంచలకోన(రాపూరు),డిసెంబరు 24 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహా స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించివేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మోసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షించారు.

## యూరియా కొరతను తీర్చాలి



**నెల్లూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** జిల్లావ్యాప్తంగా రైతు భరోసా కేంద్రాల్లో, సొసైటీల్లో గాని యూరియా అందుబాటులో లేదని వెంటనే ఆ కొరతను తీర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ నమామి గంగే (జలసంరక్షణ) రాష్ట్ర ప్రముఖ్ మిడతల.రమేష్ కోరారు. శనివారం నగరంలోని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సుధాకర్ రాజుకు వినతిపత్రాన్ని అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రైతాంగం గత సీజన్లో మద్దతు ధర కోల్పోవడం మరోవైపు గత ఏడాది వరదలకు నష్టపోవడం నేడు మాండోస్ తుఫానుకు వరినాట్లు, వరి మడులు పంటలు నాశనమైయ్యాయన్నారు. ఇలాంటి సమయంలో మరలా తొలి నుంచి రైతాంగం వరినాట్లు మొదలు పెడుతున్న తరుణంలో ఆర్థికంగా నష్టాల్లో కూరుకుపోయి ఉన్న రైతులకు యూరియా దొరకకపోవడంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. (ఆర్బీకే) రైతు భరోసా కేంద్రాల్లో, సొసైటీల్లో తక్షణమే యూరియా స్టాకును అందుబాటులో ఉంచి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. నానోయూరియా అందు బాటులో ఉన్నా రైతాంగం ఆ యూరియాని పరిగణలోకి తీసుకోవడం లేదని ఆయనకి తెలిపారు. యూరియా కృత్రిమ కొరత కారణంగా పెద్దరైతులు అందుబాటులో ఉన్న యూరియాను అధికంగా కొనుగోలు చేసి నిల్వలు చేసుకుంటున్నారన్నారు. సన్న చిన్న కారు రైతులు బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన పరిస్థితులు జిల్లాలో నెలకొన్నాయని ఆయన ఆరోపించారు. యూరియా బ్లాక్‌లో కొనుగోలు చేయలేని రైతులు ప్రభుత్వం సహాయం కోసం ఎదురుతెన్నులు చూస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా యూరియాను బ్లాక్ మార్కెట్టులకు తావివ్వకుండా సకాలంలో రైతులకు సకాలంలో పుష్కలంగా యూరియా అందుబాటులోకి తెచ్చి వారిని ఆదుకోవాలని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్‌ను డిమాండ్ చేశారు.

## అబ్దుల్‌అజీజ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాలిశెట్టి



**నెల్లూరు డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్రప్రదేశ్ మాజీ ఆప్కాబ్ చైర్మన్ కొండూరు.పాలిశెట్టి తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి కమిటీ ఎన్నికైన సందర్భంలో నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అబ్దుల్‌అజీజ్‌ని శనివారం నగరంలోని హరనాథపురంలో ఉన్న అబ్దుల్‌అజీజ్ నివాసంలో అజీజ్‌ని మర్యాదపూర్వకంగా పాలిశెట్టి కలిసి ఆయనకు శాలువాను కప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో నరాల వ్యాధులపై అవగాహన సదస్సు



**అల్లూరు, డిసెంబరు 24 ప్రభాతవార్త** అల్లూరులోని దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్‌లో నరాల వ్యాధులపై మహిళలకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని శనివారం ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ బిందుమీనన్ నిర్వ హించారు. ఈ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుండి విచ్చేసిన మహిళలనుద్దేశించి డాక్టర్ బిందుమీనన్ మాట్లాడుతూ పక్షవాతం వచ్చే ముందు లక్షణాలు ఎలా వుంటాయి, వాటిని రాకుండా ఏ విధంగా నిరోధించుకోవాలి, బ్రెయిన్ స్ట్రోక్, మూర్ఛ రాకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, తలనొప్పి, మైగ్రెయిన్,భుజం, నడుము నొప్పి పోయేందుకు ఎలాంటి వ్యాయామం చేయాలో వివరించారు.సదస్సుకు హాజరైన మహిళల సందేహాలను డాక్టర్ బిందుమీనన్ నివృత్తి చేశారు. ట్రస్ట్ అడ్మిన్‌మేనేజర్ అనిల్ కుమా ర్‌రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ ఇన్‌చార్జ్ రామచంద్రరావు, ఫ్యాకల్టీ పులిసుధాకర్, ట్రస్ట్ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో పీఎంఈజీపీ పథకంపై అవగాహనా సదస్సు



నెల్లూరు టౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త: నెల్లూరు నగరంలోని స్థానిక విరాట్‌నగర్, విశ్వబ్రాహ్మణ సంఘ (వీబీఎస్) కళ్యాణమండపం నందు చేతివృ త్తులదారులకు పారిశ్రామికంగా ఎదగాలని, ఆధునిక సాంకేతికమైన మిషన్ల ద్వారా తమ వృత్తి ఆర్థికంగా ముందుకు పోవచ్చనే అంశంపై శనివారం అవగా హనా సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాన్ని నిర్వహించిన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు ఖాజన వెంకటశేషయ్య ఆచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులు అనేక మంది చేతి వృత్తులు చేసుకుంటూ ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, వారికి సెంట్రల్ గవర్నమెంట్ పీఎంఈజీపీ సబ్సిడీ పథకం ద్వారా అందిస్తున్న స్వయం ఉపాధి పథకం ద్వారా పారిశ్రామికంగా ఆర్థికంగా ముందుకు పోవచ్చని ఆ పథకానికి రూరల్ మండల స్థాయి 35 శాతం సబ్సిడీ, నగరంలో 25 శాతం సబ్సిడీ ఉన్న ఈ పథకం కార్పెంటర్ సోదరులు, స్వర్ణకారులు, ఆటో(మెకానిక్) ఫీల్డ్, మహిళలకు, ఇతర వృత్తులకు సబ్సిడీ పథకాల గురించి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు వచ్చి అవగాహన కల్పించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు పిలుపు మేరకు 38 మండలాల కమిటీలు అనేక వందల మంది కదిలి రావడం చాలా సంతోషదాయకమన్నారు. సమావేశం నిర్వహించుకునేందుకు కళ్యాణ మండపం అందించిన నెల్లూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు కందుకూరి చెంగయ్యఆచారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ ఎంఎంఎస్‌ఆర్‌సిఎం ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాల గురించి వివరించి, లబ్దిదారులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు అందించారు.ఈ కార్యక్రమానికి ఇన్ని వందల మందిరావడం ఐక్యతకు నిదర్శనమని, జిల్లా అధ్యక్షులకు అభినందనలు తెలియజేశారు. భవన నిర్మాణ శాఖ డీసీఎల్ ఎం.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక శాఖ ద్వారా ఇస్తున్న కార్డుల విషయంలో జిల్లావ్యాప్తంగా, మీ సంఘాల ద్వారా ఇచ్చిన అప్లికేషన్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, తొందరలో పరిష్కరించి పంపిణీ చేస్తామని, ఈశ్రమ పథకం గురించి, 18 సంవత్సరాల నుంచి 40 సంవత్సరాల లోపు వారు పెన్షన్ పథకంలో చేరితే 60 సంవత్సరాల తరువాత ప్రతి నెలా రూ.3వేల పైగా పెన్షన్ వచ్చే పథకం గురించి చక్కగా వివరించారు. అనేక చేతి వృత్తిదారులకు సెంట్రల్ గవర్నమెంట్ ద్వారా వచ్చే సంక్షేమ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎండి షఫీ పాల్గొని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రాయితీల గురించి తెలియజేశారు. పట్టణ సంఘం ప్రధాన కార్యదర్శి ఇందుకూరు రమేష్‌కుమార్‌ఆచారి, జిల్లా గౌరవ అధ్యక్షులు పోలినేని సదాశివ ఆచారి, బుడమగుంట జానకిరామయ్యఆచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లం సురేష్‌ఆచారి, జిల్లా కోశాధికారి ఏలూరు బాబు ఆచారి, ఉపాధ్యక్షులు పాలూరు చంద్ర, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇలపాక శివప్రసాద్‌ఆచారి, జిల్లా మహిళా అధ్యక్షురాలు శానంపూడి మహేశ్వరి, నగర మహిళా అధ్యక్షురాలు సందూరు జయలక్ష్మి, జిల్లా యువజన అధ్యక్షుడు పెరుంగావూరు మదన్మోహన్‌ఆచారి, ప్రధాన కార్యదర్శి ఉదయగిరి నిరంజన్‌ఆచారి, కోశాధికారి హజరత్‌ఆచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు, యువజన కార్యవర్గ సభ్యులు, జిల్లా అన్ని మండలాల నుంచి విచ్చేసిన కమిటీలు, అనేక చేతివృత్తులకు సంబంధించిన సంస్థల ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నలంద విద్యాసంస్థల్లో ప్రీక్రిస్మస్ వేడుకలు



**కావలి, డిసెంబరు 24 ప్రభాతవార్త** కావలి పట్టణం కోఆపరేటివ్ కాలనీలోని నలంద కాన్సెప్ట్ పాఠశాలలో శనివారం ప్రీక్రిస్మస్ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. కచ్చేరిమిట్ట ది ఎస్‌టిబిసి చర్చి ఇంగ్లీషు చాప్లిన్ రెవ.ఇ.జయపాల్ అధ్యక్షతన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల డైరెక్టర్ యం.డి.వసీమ్ మాట్లాడుతూ మన దేశ పండుగలు, సంస్కృతి, సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన పెంపొందించేందుకు, జాతీయ సమైఖ్యత దోహదపడేలా పండుగలను నిర్వహిస్తున్నామని తెలిపారు. చిన్నప్పటి నుండే పేద వారికి సహాయం చేయడం క్రిస్మస్ పండుగ ప్రత్యేకత అన్నారు. జీసెస్ క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే క్రిస్మస్ పండుగను తమ పాఠశాలలో ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో క్రిస్మస్ ట్రీని విద్యుత్ దీపాలతో కాంతివంతంగా అలంకరించారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలు, ఆటపాటలు అందర్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతేకాకుండా ఏసుక్రీస్తు, మేరిమాత, ఏంజెల్స్,గొర్రెల కాపర్ల వేషధారణలతో విద్యార్థులు అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జయపాల్ మాట్లాడుతూ గోల్డ్ రెడ్ గ్రీన్ మూడు రంగులు గురించి వివరించారు. ఏసుక్రీస్తు జననంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నలంద విద్యాసంస్థల ప్రిన్సిపాల్స్, వైస్ ప్రిన్సిపాల్స్, ఇన్‌చార్జులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నమ్మించి మెసగించిన జగన్‌కు ప్రజలను పాలించే అర్హతలేదు



**నెల్లూరు,డిసెంబరు24 ప్రభాతవార్త-విద్య** ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయకుండా ప్రజలను నమ్మించి మెసగించిన రా ష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి పరిపాలించే అర్హత లేదని జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌పై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలను చేయటాన్ని నిరశిస్తు జనసేన ఆద్వర్యంలో నగరంలోని స్థానిక గాంధీబొమ్మ సెంటర్‌లో ప్లకార్డులను చేతబూని వినూత్న రీతిలో ధర్నాందోళణలను నిర్వహించారు. ఈ సందర్భంగా గనుకుల మాట్లాడుతు మాటతప్పం మడం తిప్పం అనే నినాధంతో అవగాహన లేని, అమలుకు నోచుకోని , అనేక వాగ్ధానాలను ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన జగన్ గెలిచి ముఖ్యమంత్రి అయ్యాక కనీసం వాటిని పట్టించుకోకపోవటం విచారకరమన్నారు. ఎన్నికల ముందు ప్రజలతో మమేకమైనట్లు నటించిన జగన్ గెలిచిన తరువార అసలు జనాలకే కనపడటం మర్చిపోయారని దుయ్యబట్టారు. తన అసమర్ధ పాలనతో రాష్ట్రాన్ని దివాలా తీయించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రజలు అడగని, అవసరం లేని సంక్షేమాన్ని చేస్తూ రాష్ట్రంలో అభివృద్ది అనే మాటే లేకుండా చేశారన్నారు. ఇంటి పన్నులు, నూతన వాహన పన్నులు, నిత్యావసరాల ధరలు, పెట్రో, డీజిల్, గ్యాస్, వంటి ధరలు ఆకాశానింటుతున్నా ప్రభుత్వం పటి ంచటుకోకపోవటం దారుణమన్నారు. తన పాలనలోని అసమర్ధతలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలను మళ్లీ ఏమార్చేందుకు తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై అసందర్భ ప్రేళాపణలనుచేయటం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే రాష్ట్రంలో అభివృద్ది చేసి చూపించాలని ఆయన డామాండ్ చేశారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఇతరుల ప్రైవసీ గురించి మాట్లాడటం సరైన పద్దతి కాదని హితవు పలికారు. ముఖ్యమంత్రి ఇంట్లో కూడా ఎన్ని పెళ్లిల్లు అయ్యాయో అందరికి తెసులునని, తమ అధినేత ఆదేశానుసారం వివాదాస్పద వ్యాఖ్యలు చేయటం సరికాదు కనుక తాము మాట్లాడటం లేదన్నారు. ప్రజల మద్దతును అనతి కాలంలోనే కొల్పోయిన ముక్యమంత్రి రానున్న ఎన్నికల్లో 175 స్థానాలు సాధించాలని కోరుకోవటం ఆశ్చరంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో వైకాపా కేవలం 50 స్థానాలను కూడా దక్కించుకోలేదన్నారు. ప్రత్యేకహోదా, విద్యార్థుల స్కాలర్‌షిప్, సిపిఎస్ రద్దు, కాం ట్రాక్టు ఉద్యోగుల క్రమబద్దీకరణ, ఆరోగ్యశ్రీ అందుబాటు, ఉద్యోగుల జీతాలు, నూతన పరిశ్రమల స్థాపన వంటి అనేక సమస్యలనై ఇకనైనా ముఖ్యమంత్రి దృషి సారిస్తే బాగుంటుందని హితవు పలికారు. లేకుంటే తమ పార్టీ ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళణ చేపడాతమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంధర్, హేమంత్,వర, వెంకీ, ఇంతియాజ్, రాజా, మౌనేష్, శంకర్, మల్లీ, శ్రీకాంత్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మఒడిలోనే తెలుగుబడి

**బుచ్చి డిసెంబర్ 24 ప్రభాతవార్త** అమ్మఒడిలోనే తెలుగుబడి ప్రారంభం కావాలని తెలుగు నేలపై పుట్టడం,తెలుగులో చదవడం రాయడం,మాట్లాడడంపూర్వజన్మ శుకృతమని తెలుగుతేజం పురస్కార గ్రహీత గండికోట సుధీర్‌కుమార్ అన్నారు. విజయవాడలోని ఐదవ ప్రపంచ తెలుగు మహాసభలలో శనివారం మాజీ ప్రధాని పివీ నరసింహరావు పేరిట ఏర్పాటు చేసిన వేదిక నుండి తెలుగు భాష గొప్పతనాన్ని వివరించిన గండికోటకు ఆంధ్రప్రదేశ్ మద్య నిషేత కమీటి చైర్మన్ వల్లూరు లక్ష్మణ్‌రెడ్డి,సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి లక్ష్మీనారాయణ చేతుల మీదుగా తెలుగుతేజం పురస్కారం ప్రధానం చేశారు. ఈ సందర్భంగా గండికోట మాట్లాడుతు తెలుగు పద్యాన్ని,గద్యాన్ని,శతకాన్ని, అవధానాన్ని పిల్లలకు అందజేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. శ్రీశ్రీ కవితలు, జాషువా సాహిత్యం, గురజాడ దేశభక్తి గేయాల రచన శైలిని ప్రతి ఒక్కరు అధ్యాయనం చేయాలని పేర్కొన్నారు. తెలుగుభాష గొప్పతనం అనేటువంటి విషయాన్ని ప్రత ఒక్కరు గమనించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గజల్ శ్రీనివాస్, సినీ గేయ రచయిత చంద్రోబోస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేపై 307 కేసు నమోదు చేయాలి

**నెల్లూరు డిసెంబర్ 24, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి.శ్రీధర్‌రెడ్డిపై 307 కేసును తక్షణమే నమోదు చెయ్యాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్ చార్జ్ అబ్దుల్‌అజీజ్ డిమాండ్ చేశారు. శనివారం రూరల్ పరిధిలోని కొండా యపాలెం సమీపంలో గల గాబాడీ గుంటలో మాతంగి.కృష్ణ స్కూటర్ దొరికిం దని స్థానికుల సమాచారం మేరకు అబ్దుల్‌అజీజ్ టీడీపీ నాయకులతో కలిసి అక్కడకి చేరుకుని, స్కూటర్‌ని పరిశీలించి ఆ బండి ఆనవాలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 17న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి వారి అనుచరులు టీడీపీ నేత మాతంగి.కృష్ణపై హత్యాయత్నం చేశారని, ఆ విష యంపై పోలీసులు ఇంకా విచారణ చేస్తూనే ఉన్నారని ఇప్పటికీ 307ని నమో దు చేయకపోవడం దారుణమన్నారు. అక్టోబర్ 18న కృష్ణ స్కూటర్‌ను తగల బెట్టి నీటి గుంటలో వేశారని వెల్లడించారు. చాలా కాలం తరువాత మత్స్య కారులు వేసిన వలకు కాల్చేసిన స్కూటర్ బయట పడిందని, ఆరోజు మాతం గి.కృష్ణ, అల్లాబక్షు దొరికి ఉంటే అతి దారుణంగా చంపి, కాల్చేసి ఇలా నీటిలో పడేసేవారన్నారు. శ్రీధర్‌రెడ్డి బైక్‌ని తగలబెట్టడం స్థానిక మహిళలందరూ చూశారన్నారు. జిల్లా ఎస్పీ విజయరావుకు సీనియర్ ఐపీఎస్ అధికారి హోదా రావటం సంతోషకమని, అయితే ఇన్ని దారుణమైన సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరా ఫుటేజ్‌ను తీసుకుని నిందితులను ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. కంప్లైంట్ ఇచ్చినా విచారణ చేయలేదని, ఎమ్మెల్యే అంటే అంత భయమెందుకని, ఎమ్మెల్యే అంటే చట్టానికి ఏమైనా అతీతుల అని ప్రశ్నించారు. నెల్లూరులో అన్యాయాలు, ఘోరాలు జరుగుతున్నాయని ఇవేవీ ఎక్కువ రోజులు సాగవని పోలీసు అధికారులను ఆయన హెచ్చరించారు. పోలీసులు రాజకీయ నాయకులకు బానిసలుగా మారిపోయారని మండిపడ్డారు. మనిషిని చంపపోతే